సాక్షి నంద్యాల

గురువారం। 16। జనవరి। 2025



'ప్రైవేట్' బస్సుకు మంటలు

అరుణాచలం నుంచి హైదరాబాద్‌కెళ్లే ప్రైవేటు బస్సు వెనుక టైర్ పేలి మంటలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులను కిందకు దింపి ప్రాణ నష్టం కాకుండా జాగ్రత్తపడ్డాడు. .. 8లో



భక్తిపారవశ్యం

బనగానపల్లె: యాగంటి ఆలయ పరిసర గ్రామా ల్లో బుధవారం స్వామివారి పార్వేట ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. నందవరంలో చౌడేశ్వరిదేవి గ్రామోత్సవంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.



టీబీ డ్యాం సమాచారం

పూర్తి మట్టం (అడుగులు)	: 1,633
ప్రస్తుతం	: 1,622.40
సామర్థ్యం (టీఎంసీలు)	: 105.788
ప్రస్తుతం	: 68.321
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	: 0
అవుట్ ఫ్లో	: 11,314

న్యూస్‌రీల్

నాగేశ్వరస్వామికి హైకోర్టు జడ్జి పూజలు



నాగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి

పగిద్యాల: మండలంలోని తూర్పు ప్రాతకోట నాగేశ్వరస్వామికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పండగ నిమిత్తం స్వగ్రామానికి చేరుకున్న జడ్జికి నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి బొకేలు అందించి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి నాగేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లి నూతన రథాన్ని సందర్శించి పూజలు చేశారు.

మాజీ సైనికుడి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి



బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

బొమ్మలసత్రం: మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ మృతికి కారకులైన మున్సిపల్ ఉద్యోగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా , 6వ వవార్డు కౌన్సిలర్ పురేందర్ మాజీ సైనికుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సేవలందించిన జవాన్‌కు ఇంటి పన్ను మినహాయింపునకు కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేస్తే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఆయనను అనేక మార్లు ఆఫీస్ చుట్టూ తిప్పుకోవటంతో మనోవేదనకు గురై ఆకస్మాత్తుగా మృతిచెందటం తనను కలచివేసిందన్నారు. మృతుడి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

ఆంధ్రాభవన్‌లో దేవస్థాన ప్రసాదాల విక్రయ కేంద్రం



న్యూఢిల్లీలోని ఆంధ్రాభవన్ వద్ద శ్రీశైల దేవస్థాన ప్రసాదాల విక్రయకేంద్రం

శ్రీశైలంటెంపుల్: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనంలో దేవస్థాన ప్రసాదాల విక్రయకేంద్రం ఏర్పాటు చేశారు. సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ విక్రయ కేంద్రంలో లడ్డూ ప్రసాదాలు, స్వామివారి దివ్య పరిమళ విభూతి, శ్రీచక్ర పూజాకుంకుమ, కైలాస కంకణాలు, దేవస్థానం ప్రచురించిన వివిధ రకాల క్యాలెండర్లు, డైరీలు, శ్రీశైలప్రభ మాసపత్రికలు ఉంచారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ విక్రయ కేంద్ర నిర్వహణకు శ్రీశైలం నుంచి ప్రత్యేకంగా సిబ్బంది ఢిల్లీ వెళ్లారు.

లడ్డూ ప్రసాద తయారీ కేంద్రం పరిశీలన



లడ్డూ ప్రసాదాల తయారీ వస్తువులను పరిశీలిస్తున్న ఈఓ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో తయారు చేస్తున్న లడ్డూ, పులిహోర ప్రసాద తయారీ కేంద్రాన్ని ఈఓ ఎం.శ్రీనివాసరావు పరిశీలించారు. బుధవారం రోజువారీ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలకు పంప బడుతున్న స్టాక్ వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. లడ్డూ, పులిహోర తయారీలో ఎప్పటికప్పుడు శుచీ శుభ్రత పాటిస్తుండాలని సంబంధికులను ఆదేశించారు. ప్రసాదాల్లో నాణ్యత తగ్గకుండా ఉండాలని ఆదేశించారు. రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అవసరమైన ప్రసాదాల తయారీకి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

• శ్రీశైలవాసా..పాహిమాం



ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు దేదీప్యమానంగా సాగుతున్నాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పార్వతీ, పరమేశ్వరులకు లీలా కల్యాణోత్సవం, నందివాహనసేవ నిర్వహించారు. కనుమ రోజైన బుధవారం స్వామి,అమ్మవార్లు రావణ వాహనంపై దర్శనమివ్వగా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. – శ్రీశైలం టెంపుల్

• దేవదేవుడు వెడలె



సకల దేవతలు వచ్చే తన పెళ్లి వేడుకలకు సకుటుంబ సపరివార సమేతంగా రావాలని ఆహ్వానించేందుకు అహోబిలేశుడు కొండ దిగి భక్తుల చెంతకు బయలుదేరాడు. ప్రపంచంలో ఎక్కడా జరగని ఈ దివ్యోత్సవానికి బుధవారం రాత్రి దిగువ అహోబిలం వేదికగా నిలిచింది. అహోబిలేశుడి పార్వేట ఉత్సవాల ప్రారంభ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తుల సంబరాలు మిన్నంటాయి. –ఆళ్లగడ్డ

పట్టు జారి పోతోంది!

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో కనిపించని మల్బరీ సాగు
- నామమాత్రపు రాయితీలతో సాగుకు దూరంగా రైతులు
- పట్టు గూళ్ల ధరల్లో కూడా పెరుగుదల శూన్యం
- స్పందించని రాష్ట్ర ప్రభుత్వం



ఉమ్మడి కర్నూలు జిల్లాలో మల్బరీ సాగు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడి వ్యయం రెట్టింపు అవుతున్నా రైతులకు సబ్సిడీలు అందడం లేదు. గతంలో కిలో పట్టుగూళ్లకు రూ.400 నుంచి రూ.500 వరకు వస్తుంటే నేడు కూడా అదే ధర పలుకుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పట్టుగూళ్ల మార్కెటింగ్ సదుపాయం లేదు. నష్టాలు ఎక్కువగా ఉండటంతో రైతులు మల్బరీ సాగుకు దూరమవుతున్నారు.

కర్నూలు(అగ్రికల్చర్): మల్బరీ తోటల సాగుపై, పట్టు పురుగుల పెంపకంపై రైతులు అనాసక్తి చూపుతున్నారు. ప్రత్యామ్నాయంగా పొగాకు, మినుము వంటి పంటలు సాగు చేస్తున్నారు. గతంలో ఆదోని ప్రాంతంలోని దొడ్డనగేరి, జాలిమంచి, కోసిగి, ఇస్వీ ప్రాంతాల్లో గతంలో ఎటు చూసినా మల్బరీ తోటలు ఉండేవి. ఈ ప్రాంతంలో పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం ఉండేది. అయితే క్రమంగా ఈ ప్రాంతంలో మల్బరీ సాగు తగ్గుతూ వచ్చి నేడు పూర్తిగా కనుమరుగైంది. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న పట్టుపరిశ్రమల శాఖ ఏడీ కార్యాలయాన్ని ప్యాపిలికి మార్చారు. అక్కడ కూడా మల్బరీ సాగు తగ్గడంతో కార్యాలయం కర్నూలుకు వచ్చింది. గతంలో వెల్దుర్తి మండలం బోయినపల్లి, సూదేపల్లి, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాలు మల్బరీ సాగుకు నెలవుగా ఉండేవి. నేడు ఈ ప్రాంతాల్లో మల్బరీ సాగు కనిపించడం లేదు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాల్లో 2,000 ఎకరాల్లో మల్బరీ సాగు ఉండేది. ఆత్మకూరులో ప్రత్యేకంగా అసిస్టెంటు డైరెక్టర్ కార్యాలయం కూడా ఉంది. అయితే నేడు పరిస్థితులు తారుమారు అయ్యాయి. ఆత్మకూరు ఏడీ పరిధిలో 50 ఎకరాల్లో కూడా మల్బరీ సాగు కనిపించడం లేదు.

ఎందుకు ఇలా?

ఉమ్మడి కర్నూలు జిల్లాలో మల్బరీ సాగు 80 శాతంపైగా పడిపోయినా సెరికల్చర్, సహాయ సెరికల్చర్ ఆఫీసర్లు, సాంకేతిక సహాయకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు లేకపోవడం, పట్టుగూళ్ల ధరల్లో పురోగతి లేకపోవడంతో రైతులు పట్టుకు ప్రత్యామ్నాయంగా పొగాకు, మినుము వంటి పంటలు సాగు చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడి వ్యయం

పట్టు సాగులో పెట్టుబడి వ్యయం పెరిగిపోయింది. పట్టు పురుగుల పెంపకానికి షెడ్ అత్యవసరం. ఇందుకు రూ.15 లక్షల వరకు ఖర్చు వస్తోంది. ప్రభుత్వం గతంలో ఇస్తున్న సబ్సిడీ రూ.3 లక్షలే ప్రస్తుతం అందిస్తోంది. రెండు ఎకరాల్లో మల్బరీ మొక్కలకు రూ.45 వేలు, వ్యాధి నిరోధకాలకు రూ.5000. సూట్‌కు రూ.40 వేలు, వరండాకు రూ.30 వేలు, నేత్రికలకు రూ.50 వేలు ప్రకారం సబ్సిడీలు ఉన్నాయి. సబ్సిడీలు పోను మొక్కలు నాటుకోవడానికి రైతులకు రూ.20 వేలు, వ్యాధి నిరోధకాలకు రూ.12 వేలు, సూట్‌కు రూ.1.50 లక్షలు, వరండాకు రూ.లక్ష, నేత్రికలకు రూ.10 వేలు, చాకి పురుగులకు ఏడాదికి రూ.50 వేల వరకు ఖర్చు వస్తోంది. మొత్తం పెట్టుబడి వ్యయం రూ.20 లక్షల వరకు ఉండగా.. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు రూ.4.80 లక్షలు సరిపోవడం లేదు. పట్టుగూళ్లకు హిందూపురం, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో మార్కెటింగ్ సదుపాయం ఉంది. ఉమ్మడి జిల్లాలో మార్కెటింగ్ సదుపాయం లేదు. దీంతో రైతులకు నికరాదాయం రావడం లేదు.

పట్టుపురుగులపై పురుగుమందుల ప్రభావం



పట్టు పురుగుల పెంపకం

ఏడెనిమిదేళ్లుగా కంది, పత్తి, మినుము, మిర్చి, మొక్కజొన్న, వరి తదితర పంటల్లో పురుగు మందుల వాడకం భారీగా పెరిగింది. ఈ ప్రభావం చుట్టుపక్కల ఉన్న పట్టు పురుగులపై పడుతోంది. పట్టు పురుగులు చాలా సున్నితంగా ఉంటాయి. గాలి వాటంగా వస్తున్న పురుగుమందుల ప్రభావానికి లోనై మరణిస్తున్నాయి. డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామం పరిసరాల్లో రెండు, మూడేళ్ల క్రితం ఫెస్టిసైడ్ కంపెనీ ఏర్పాటు అయింది. దీని ప్రభావం వెల్దుర్తి మండలం సూదేపల్లిలో సాగు చేస్తున్న పట్టు పరిశ్రమపై పడుతోంది. ఉమ్మడి జిల్లాలో పట్టు పరిశ్రమ మనుగడ కోల్పోతుండటానికి పురుగు మందుల పిచికారీ ప్రభావం కూడా ఎక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సాగుకు స్వస్తి పలికాం



పట్టు సాగులో విశేషంగా రాణిస్తున్నందుకు నాకు గతంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతు అవార్డు వచ్చింది. బైవోల్టెన్ పట్టు గూళ్ల ఉత్పత్తికి గతంలో కిలోకు రూ.50 ఇంటెన్సివ్ లభించేది. ప్రస్తుతం రైతులకు ఇది లేకుండా పోయింది. పెట్టుబడి వ్యయం ఎక్కువవుతున్నా సబ్సిడీలు పెరగడం లేదు. పట్టు గూళ్ల ధరలు పెరగకపోవడంతో పట్టు సాగుకు స్వస్తి పలికి పొగాకు, మినుము తదితర వాటిపై ఆసక్తి చూపుతున్నాం. – భాస్కరరెడ్డి, ఆత్మకూరు

నష్టాలు మూట కట్టుకుంటున్నాం



పట్టులో ఏడాదికి 5 నుంచి 8 పంటలు తీయవచ్చు. ప్రస్తుతం ఈ పరిస్థితి లేదు. మూడు, నాలుగు పంటలే గగనం అవుతున్నాయి. ఒక్కో పంటకు రూ.80 వేలకుపైగా ఖర్చు వస్తోంది. పెట్టుబడి వ్యయం రూ.2.50 లక్షలు అయ్యింది. మూడు పంటలపై వచ్చిన పట్టుగూళ్లను అమ్మగా కేవలం రూ.1.90 లక్షలు మాత్రమే వచ్చింది. నష్టాలు మూట గట్టుకున్నాం.
– మధుసూదన్, రామసముద్రం, జూపాడుబంగ్లా మండలం

ఫిర్యాదులు వస్తున్నాయి



డోన్ మండలం ఉడుములపాడు సమీపంలో ఉన్న కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రభావం సూదేపల్లి సాగు చేస్తున్న మల్బరీపై పడుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. మల్బరీ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఏడాదికేడాది పురుగు మందుల వినియోగం పెరుగుతోంది. దీంతో మల్బరీ సాగు నుంచి కొంతమంది రైతులు దూరం అవుతున్నారు. మల్బరీ సాగును ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం.
– విజయకుమార్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, కర్నూలు

మంత్రి బీసీ అనుచరుల వీరంగం

- అనుమతి లేకుండా పెళ్లి ఇంట్లోకి వెళ్లి అరాచకం
- భయంభ్రాంతులకు గురిచేసినా పట్టించుకోని పోలీసులు
- దాడి ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎస్‌ఐతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



పోలీస్ స్టేషన్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న ముస్లింలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

బనగానపల్లె రూరల్: రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అనుచరులు బనగానపల్లె పట్టణంలో దౌర్జన్యం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్ కుమారుడు అబ్దుల్ ఉబేద్ వివాహం జరుగుతుండగా.. ఆ ఇంట్లోకి ప్రవేశించి బీభత్సం సృష్టించారు. పెళ్లికి వచ్చిన బంధువులు, కుటుంబ సభ్యులను భయంభ్రాంతులకు గురి చేశారు. అయినా పోలీసులు పట్టించుకోలేదు. అబ్దుల్‌ఫైజ్ కథనం మేరకు.. పెద్ద కుమారుడు అబ్దుల్ ఉబేద్ జోడే కావడంతో బుధవారం విద్యుత్ దీపాలంకరణతో ఇంటిని తీర్చిదిద్దారు. ఈ ఇంటిని హైదరాబాద్ నుంచి వచ్చిన డ్రోన్ కెమెరామెన్స్ చిత్రీకరిస్తున్నారు. అబ్దుల్‌ఫైజ్ ఇంటికి సమీపంలో ఉన్న మంత్రి ఇంటి వద్ద నుంచి కొందరు టీడీపీ అనుచరులు ఎలాంటి అనుమతి లేకుండా వచ్చి.. డ్రోన్ కెమెరాను లాక్కొని కిందపడేసి పగులకొట్టారు. అలాగే ఇంట్లో ఉన్న మహిళలను కూడా భయంభ్రాంతులకు గురి చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సీఐ ప్రవీణ్‌కుమార్ వెంటనే అబ్దుల్‌ఫైజ్ ఇంటి వద్దకు వెళ్లి ఆయన కూడా మంత్రి అనుచరులకు వత్తాసు పలికారు. డ్రోన్ కెమెరామెన్‌ల పై మండిపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంటనే అబ్దుల్‌ఫైజ్ ఇంటి వద్దకు వెళ్లి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ అక్కడి నుంచి స్థానిక పోలీసు స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే చేరుకొని, పెళ్లి ఇంట్లోకి అనుమతి లేకుండా ప్రవేశించిన మంత్రి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ దుగ్గిరెడ్డిని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్‌రాణాకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. కాగా పోలీసు స్టేషన్ వద్దకు ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. తన ఇంట్లోకి అనుమతి లేకుండా విష్ణు, నరసింహ అనే వ్యక్తులు ప్రవేశించినట్లు, కెమెరామెన్స్‌పై దాడికి పాల్పడినట్లు అబ్దుల్‌ఫైజ్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు.

డిప్లొమా ఫార్మసీలో స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు కల్చరల్: ఎస్‌జీపీఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫార్మసీ కళాశాలలో ఖాళీగా ఉన్న డిప్లొమా ఫార్మసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్స్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న వారు ఈనెల 22వ తేదీ లోపు అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



క్లుప్తంగా

రెండు బైక్‌లు ఢీ

● ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

నందికొట్కూరు: పట్టణ సమీపంలోని రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ప్రాతకోట గ్రామానికి చెందిన నాగన్న కుమారుడు తేజ(22) మృతి చెందగా, వెంకటేశ్వర్లు కుమారుడు హరి తీవ్ర గాయాలపాలయ్యాడు. పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి తేజ, హరి బుధవారం నందికొట్కూరుకు బైక్‌పై వెళ్లి పని ముగించుకుని రాత్రి స్వగ్రామానికి బయలుదేరారు. అదే సమయంలో నందికొట్కూరుకు చెందిన ఏబీఎం యువకులు ప్రాతకోట తిరునాలకు బైక్‌లో వెళ్తుండగా వెళ్తున్న సమయంలో పగిడ్యాల రోడ్డులో రెండు బైక్‌లు ఢీకొట్టుకున్నాయి. తీవ్ర గాయాలైన తేజను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వ్యక్తిపై కేసు నమోదు

జూపాడుబంగ్లా: మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలు.. మండలంలోని భాస్కరాపురం గ్రామానికి చెందిన అల్లాబకాస్ అదే గ్రామానికి చెందిన ఓ వివాహిత.. పొలానికి వెళ్లి వస్తుండగా కాపుకాచి ఆమె చెయ్యిపట్టి లాగాడు. తన కోరిక తీర్చాలంటూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో బాధిత మహిళ భర్త, కుటుంబ సభ్యులతో కలిసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తెలంగాణ మద్యం పట్టివేత

కర్నూలు (టౌన్): అక్రమంగా తరలిస్తున్న తెలంగాణ మద్యాన్ని ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. స్థానిక కల్లూరు ఎస్టేట్‌లోని వెంకట చలపతి నగర్‌కు చెందిన బోయ రమణమ్మ అనే మహిళ వద్ద తెలంగాణ మద్యం ఉన్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. ఆమె వద్ద 11 ఫుల్ బాటిళ్లు 13 క్వార్టర్ల మాన్షన్ హౌస్ బ్రాండీ బాటిళ్లు దొరికాయి.నిందితురాలిపై కేసు నమోదు చేశారు.



తిమ్మందొడ్డి గ్రామంలో నదిలో ప్రత్యేక పూజలకు హాజరైన గ్రామస్తులు



రామచంద్రాపురంలో కోలాటం మధ్య సీతారాముల గ్రామోత్సవం





ఎమ్మిగనూరులో ముగ్గులను పరిశీలిస్తున్న బుట్టా రేణుక

అంబరం..సంక్రాంతి సంబరం

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు మూడు రోజులూ ఇళ్ల ముందు కళ్లాపి జల్లి రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి అలంకరించారు. సంస్కృతి సంప్రదాయలతోపాటు సందేశాత్మక ముగ్గులు ఆకట్టుకున్నాయి. పిండివంటలు చేసి ఇళ్లలోనూ, ఆలయాల్లోనూ దేవుళ్లకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయ దుస్తులతో బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. పలు చోట్ల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



సాదరదిన్నెలో పొర్లుదండాలతో మొక్కులు



ఖైరుప్పలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు





గోదా గోకులంలో గోపూజ నిర్వహిస్తున్న జీయర్ స్వాములు, కొత్తపల్లిలో పార్వతీ, మల్లేశ్వరస్వామి వార్ల కల్యాణ తంతు నిర్వహిస్తున్న పురోహితులు



మహానందిలో పారువేట పరుగుపందెంలో యువకులు



జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామంలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



ఉయ్యాలవాడలో పారువేట ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో పాల్గొన్న యువకులు

కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

మెయిన్ బ్రాంచ్ # 8/13, మెయిన్ రోడ్, కోయిలకుంట్ల-518134, నంద్యాల జిల్లా, ఆం.ప్ర.
నంద్యాల బ్రాంచ్: # 3/90, బైరామల్ స్ట్రీట్, నంద్యాల-518501, నంద్యాల జిల్లా, ఆం.ప్ర.
బాలాజీ కాంప్లెక్స్ బ్రాంచ్: #2/428/179, నంద్యాల-518501, నంద్యాల జిల్లా, ఆం.ప్ర.
మెయిన్ బ్రాంచ్: 08510-225043/ నంద్యాల బ్రాంచ్: 08514-220717/
బాలాజీ కాంప్లెక్స్ బ్రాంచ్: 08514-242333, ఇ-మెయిల్: ctbkoilakuntla@gmail.com

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 4, 8 (1) మరియు 8(2) క్రింద (చర మరియు స్థిరాస్తుల కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బైరామల్ స్ట్రీట్ బ్రాంచ్, నంద్యాల టౌన్ మరియు జిల్లా, ఆం.ప్ర.** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **06-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, **రుణగ్రహీత: శ్రీ జక్క నాగరాజు తండ్రి శ్రీ జక్క సుబ్బారాయుడు**, ఫ్లాట్ నం.506G, గోదావరి టవర్స్, శిల్పా రెయిన్‌బో అపార్ట్‌మెంట్స్, SBI కాలనీ, నంద్యాల (T & Dt.), ఆం.ప్ర-518501, **A/c నం.20031801000196- TL** వారిని డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తం **06-07-2024** నాటికి మొత్తం **రూ.19,01,011/- (పంతొమ్మిది లక్షల ఒక వెయ్యి పదకొండు రూపాయలు మాత్రమే)**తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున **07-07-2024** నుండి వర్తింపుతో భవిష్య వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించేందుకు కూడా బాధ్యులైన మిమ్మల్ని తిరిగి చెల్లించాలని కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ బ్యాంకుకు తనఖాపెట్టిన దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **10-01-2025**న స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు / గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని ఉపసెక్షన్ (8) లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది, అవి దిగువ విధంగా చదువుకోవలెను.

"సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు తన బకాయి మొత్తాన్ని సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండరు కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం కోసం ప్రకటన ప్రచురణ తేదీలోగా ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించినట్లయితే". (i) సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్‌చే బదిలీ చేయబడవు, మరియు (ii) ఈ ఉప-సెక్షన్ క్రింద అట్టి మొత్తం చెల్లించేలోగా ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదేని చర్య తీసుకున్నట్లయితే, సెక్యూర్డ్ ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎలాంటి తదుపరి చర్య తీసుకోబడదు.

సదరు ఆస్తులతో ఎలాంటి వ్యవహారం జరపరాదని మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారములైనా **06-07-2024** నాటికి **రూ.19,01,011/- (పంతొమ్మిది లక్షల ఒక వెయ్యి పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి **కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బాలాజీ కాంప్లెక్స్ బ్రాంచ్, నంద్యాల** చార్జ్‌కు లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు - సి:

పార్ట్-I: (డాక్యుమెంట్లలో పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులు అంటే స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్స్యూమబుల్ స్టోర్స్ మరియు స్పేర్స్‌తో సహా కరెంట్ అసెట్స్ మరియు తాకట్టుపెట్టిన చర ప్లాంట్ అండ్ మెషినరీ మొ॥వి తెలియ చేయాలి) (షెడ్యూలు-'బి').

పార్ట్-II: (తనఖా డాక్యుమెంట్లు/ డీడ్స్‌కు రిఫరెన్స్ కలిగిన డాక్యుమెంట్లలో తెలిపిన ప్రకారం బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరాలను పేర్కొనవలెను) (షెడ్యూలు-'బి').

ఆస్తి షెడ్యూలు

శ్రీ జక్క నాగరాజు తండ్రి జక్క సుబ్బారాయుడు పేరున ఉంది, సేల్ డీడ్ నం.601/1996, సేల్ డీడ్ తేది: 19-02-1996, SRO నంద్యాల, ఆం.ప్ర. నంద్యాల (T & Dist.), వార్డ్ నం.21, RCC బిల్డింగ్ డి.నం.21/451A-3-6, సమోదిత ఆస్తి యావత్తు, విస్తీర్ణం: ఎ.1.709 సెంట్లు, తూర్పు-పశ్చిమం:13.5 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 55.6 అడుగులు మరియు **సరిహద్దులు: తూర్పు:** జక్క నాగరాజు ఇల్లు, **ఉత్తరం:** సైట్, **పశ్చిమం:** జక్క శ్రీదేవి మరియు నబీ రసూల్ సైట్, **దక్షిణం:** రోడ్.

*డాక్యుమెంట్ ప్రకారం

తేది: 10-01-2025
ప్రదేశం: నంద్యాల

సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

ఆర్గానిక్ అరకు తేనె

■ మా వద్ద స్వచ్ఛమైన ఎటువంటి కల్తీ లేని అరకు తేనె లభించును. సంప్ర : నంద్యాల : 7780348964 & కర్నూలు : 9493676733 [A-1475]

WANTED

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు లేడి టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్ ఇవ్వబడును. సంప్ర: కర్నూలు. 6300265849 [L-783246]

■ గ్రీన్ కోసోలార్ & హైడ్రోపవర్ (ఓర్వకల్లు, కర్నూలు జిల్లా) నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ:16,000/-, రూమ్ ఉచితం. అడ్రస్: కాల్వబుగ్గ టెంపుల్ ప్రక్కన. సంప్ర: 8106184820, 9652975114. [L-783245]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో లేడి వార్డెన్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు,భార్యాభర్తలు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15309]

■ కేర్‌టేకర్స్, నర్సులు కావలెను. విజయవాడలో పేషెంట్లను ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు ప్రముఖ హోమ్‌కేర్ సంస్థకు కావలెను. మంచి జీతం+వ+ భో ✆ 91608 35559, 78158 35561 [B-431]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ మీ మొబైల్ ద్వారా ప్రతి రోజు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3,500 సంపాదించుకోండి. వివరాలకు వాట్సాప్‌లో Hi అని మేసేజ్‌చేసి కాల్ చేయండి. 82478 08801. [M-0983560]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం.HYD.8317512135 [HA-99519]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ వింగ్
70750 09165
70750 09185
4 Lines Classified Rs. 300/-
For Extra Line Rs. 75/-
Classified Display Rs. 215/-

ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు మంటలు

● ప్రయాణికులకు తప్పిన ప్రాణాపాయం



బస్సుకు మంటలు వ్యాపించిన దృశ్యం

బొమ్మలసత్రం: అరుణాచలం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేటు ట్రావెల్ బస్సు వెనుక టైర్ పేలి మంగళవారం వేకువజామున మంటలు వ్యాపించాయి. బస్సు తక్కువ వేగంతో ప్రయాణించడం వల్ల డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులను కిందకు దింపి ప్రాణ నష్టం కాకుండా జాగ్రత్తపడ్డాడు. వివరాలు.. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌ఎస్‌కే ట్రావెల్ బస్సు నిర్వాహకులు మకర పౌర్ణమి సందర్భంగా అరుణాచలం ప్రత్యేక టూర్‌ను ఏర్పాటు చేశారు. ఆసక్తి ఉన్న 35 మంది ప్రయాణికులతో ఆదివారం హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరింది. సోమవారం అరుణాచలం దర్శనానంతరం రాత్రి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. మంగళవారం వేకువజామున నంద్యాల శివారులోని చాపిరేవుల టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే వెనుకు టైర్ పేలి మంటలు వ్యాపించాయి. టోల్ ప్లాజా సమీపంలో ఉన్నందున డ్రైవర్ బస్సును తక్కువ వేగంతో నడుపుతుండటంతో మంటలు గమనించి వెంటనే రహదారి పక్కన నిలిపేశాడు. బస్సులో పొగ కమ్ముకోవటంతో నిద్రపోతున్న ప్రయాణికులు ఆందోళన చెందారు. డ్రైవర్ సూచనలతో ప్రయాణికులు కిందకు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది సమాచారంతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు. ట్రావెల్ నిర్వాహకులు ప్రయాణికులను మరో వాహనంలో నంద్యాల నుంచి హైదరాబాద్‌కు తరలించారు.

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



మహానంది: నంద్యాల-గిద్దలూరు రైలు మార్గంలో ఓ వ్యక్తి బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్‌పీఎఫ్ ఏఎస్‌ఐ జనార్దన్‌రెడ్డి, హెడ్‌ కానిస్టేబుల్ ఖలీల్ అహమ్మద్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అతని వద్ద గిద్దలూరు నుంచి నంద్యాల వరకు రైలు టికెట్ ఉన్నట్లు గుర్తించారు. చలమ-గాజులపల్లె రైలు మార్గం మధ్యలో ఘటన జరిగిందని, మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే రైల్వే ఎస్‌ఐ(94406 27653), హెడ్ కానిస్టేబుల్ (94900 81633)లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ అబ్దుల్ జలీల్ విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ఆస్పత్రికి తరలించారు.

డెకరేషన్ లైట్లను పట్టుకుని వ్యక్తి మృతి?



మృతిచెందిన కురువ వీరేష్

ఆదోని రూరల్: స్వామి ఊరేగింపులో ఓ వ్యక్తి జారి పడి డెకరేషన్ లైట్లను పట్టుకుని మృతిచెందాడు. ఈ ఘటన ఆదోని మండలంలోని దిబ్బనకల్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని అఖండస్వామి ఆలయంలో సంక్రాంతి సంబరాలను మంగళవారం చేపట్టారు. స్వామి వారి ఊరేగింపు జరుగుతుండగా కురువ వీరేష్(40) అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ మృతిచెందినట్లు తాలూకా ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపారు. దిబ్బనకల్ గ్రామానికి చెందిన కురువ వీరేష్ గ్రామంలో ఉత్సవం జరుగుతుండగా జారి పడి డెకరేషన్ తీగల లైట్లను పట్టుకుని మృతిచెందాడని చెప్పారు. మృతుడి భార్య కురువ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టంకు తరలించినట్లు చెప్పారు. మృతుడికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

భేదాభిప్రాయాలు లేవు : వైదిక కమిటీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఉభయ దేవాలయాల అర్చకుల మధ్య భేదాభిప్రాయాలు లేవని, సామాజిక మాధ్యమాల్లో జరిగిన ప్రచారం అవాస్తమని దేవస్థాన వైదిక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. శ్రీశైల దేవస్థాన వైదిక కమిటీ స్వామివారి ఆలయ ప్రధానార్చకులు వీరన్నస్వామి, అమ్మవారి ప్రధానార్చకులు మార్కండేయశాస్త్రి, సీనియర్ వేదపండితులు గంటి రాధాకృష్ణశర్మ, అధ్యాపక పూర్ణానంద ఆరాధ్యులు మాట్లాడుతూ.. శ్రీశైలక్షేత్రంలోని ఉభయ దేవాలయాల్లో పూజా కైంకర్యాలను ఆగమశాస్త్రానుసారంగా, పరిపూర్ణంగా జరిపించాలని ఈఓ సూచించారన్నారు. శాస్త్ర బద్ధంగానే పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు, ముఖ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

భక్తి శ్రద్ధలతో నృసింహస్వామి దీక్ష



దీక్ష సందర్భంగా సుదర్శన హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఆళ్లగడ్డ: శ్రీమద్ అహోబిలం శ్రీ లక్ష్మీనారసింహస్వామి దీక్షను భక్తులు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. పారువేట ఉత్సవాల్లో భాగంగా స్వామి గ్రామాల్లో పర్యటించేందుకు బయలుదేరే రోజున దీక్షను ప్రారంభించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగళవారం రాత్రికే దేశం నలుమూలలనుంచి అహోబిలం చేరుకున్న భక్తులు మంగళవారం తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించి, పసుపు దుస్తులు ధరించి ఎగువ, దిగువ అహోబిలంలో వెలసిన మూలమూర్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం దిగువ అహోబిలం దేవాలయం ఎదురుగా యాగశాలలో ఉత్సవ మూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రహ్లాదవరదస్వాములను కొలువుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీసుదర్శన హోమం నిర్వహించారు. అర్చకులు దీక్షా పరులకు శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి దీక్ష మాలలను వేసి ఆశీర్వదించారు. దీక్షాపరులు నేటి నుంచి 41 రోజులు ఈ దీక్ష సాగుతుంది.

రోడ్డుప్రమాదంలో బాలుడి దుర్మరణం



గిరిచరణ్ (ఫైల్)

వెల్దుర్తి: రోడ్డు ప్రమాదంలో పదేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ అశోక్ తెలిపిన వివరాలు.. స్థానిక ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన బోయ వెంకటేశ్వర్లు, కళ్యాణిలకు చిన్న కుమారుడు గిరిచరణ్ ఓ ప్రైవేట్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు కావడంతో గిరిచరణ్ ఉదయాన్నే తన పెద్దనాన్న ఆంజనేయులు హైవే-44 పక్కన నిర్వహిస్తున్న వాటర్ సర్వీసింగ్ సెంటర్‌కు వెళ్లాడు. కాసేపు ఉండి ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. లిమ్రాస్ ఫంక్షన్ హాల్ పక్కదారి నుంచి వెళ్లేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ దాటుకుని నర్సరీ ఎదురుగా జాతీయ రహదారి దాటే ప్రయత్నం చేశాడు. ఇదే సమయంలో కర్నూలు వైపు నుంచి డోన్ వైపు వెళ్తున్న తమిళనాడు రాష్ట్రం హోసూరుకు చెందిన కారు వేగంగా ఢీకొంది. ప్రమాదంలో ఎగిరిపడిన గిరిచరణ్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనాస్థలికి చేరుకుని బోరున విలపించారు. పోలీసులు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ దేవేంద్రన్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడు..

బొమ్మలసత్రం: నంద్యాలలోని శ్రీనివాససెంటర్‌లో మంగళవారం తెల్లవారుజామున డివైడర్‌ను బైక్ ఢీకొన్న ప్రమాదంలో అత్తార్ అస్లామ్(26) మృతిచెందాడు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు.. శిరివెళ్ల మండల కేంద్రానికి చెందిన అత్తార్ అస్లామ్ మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కాకాని కళ్యాణ్ స్నేహితులు. ఇద్దరూ కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి గ్రామానికి వెళ్లేందుకు శ్రీనివాససెంటర్ వైపు బయలుదేరారు. శ్రీనివాససెంటర్ వద్దకు చేరుకోగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న అత్తార్ అస్లామ్‌కు బలమైన గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న కళ్యాణ్ తీవ్రగాయాలపాలు కావటంతో బంధువులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రాణం తీసిన ఈత సరదా

ఎమ్మిగనూరు రూరల్: గుడేకల్ చెరువులో బుధవారం ఈతకు వెళ్లి రవి(15) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. కడివెళ్ల గ్రామానికి చెందిన పెద్దయ్య, మంగమ్మ దంపతుల కుమారుడు రవి సరదాగా ఈత కోసమని గుడేకల్ చెరువు వద్దకు వచ్చాడు. చెరువులోకి దిగి ఈత కొడుతూ కాస్త లోపలకు వెళ్లాడు. ఈక్రమంలో మునిగిపోయాడు. అక్కడ ఉన్న వా రు గమనించి వెళ్లి గాలించినా ఆచూకీ కనిపించకపోవటంతో కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కొద్దిసేపటి తరువాత రవి మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లారు. బాలుడు మృతితో కుటంబంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

బావి నిండా శిల్ప కళ



పురాతన భోజరాజుబావి



గుర్రం మీద నుంచి శివ పూజ చేస్తున్న రాజు శిల్పం



గణపతి



సర్పం





పూజకు పూలు తెస్తున్న ఏనుగుల ప్రతిమలు

పురాతన బావి శిల్పా కళ అందాలతో ఆకట్టుకుంటోంది. దాదాపు నాలుగు శతాబ్దాల క్రితం నిర్మించినట్లు చెప్పుకుంటున్న ఈ బావి మండల కేంద్రం మద్దికెరలో ఉంది. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. బావి దగ్గరికి వెళ్లి చూస్తే అబ్బురపోవాల్సిందే. అంతలా శిల్ప కళ ఉట్టిపడుతోంది. బావిలో కట్టడంలో వినియోగించిన రాళ్లపై చెక్కిన శిల్పాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. ప్రజలు నీటి అవసరాలు తీర్చుకునేందుకు మెట్లు, వ్యవసాయానికి నీళ్లు పెట్టడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ పురాతన బావిని నేటికీ పెద్ద నగరి వంశస్తులు కాపాడుకుంటూ వస్తున్నారు. – మద్దికెర